ప్రజాశక్తి

ఆదివారం 2 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

వెంటాడుతున్న వైరల్ జ్వరాలు

రోగులతో ఆస్పత్రుల కిటకిట - దోమల తాకిడితో ఇబ్బందులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో జ్వరాలు వెంటాడుతున్నాయి. వేసవి తీవ్రత పెరుగుతున్నా వైరస్‌లు తాకిడి తగ్గడం లేదు. ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే మిగతా కుటుంబ సభ్యులకు కూడా వైరస్ వ్యాప్తి చెందుతోంది. దీంతో ఎక్కువ మంది జ్వరాల బారిన పడుతున్నారు. గత నెల వరకు చలి తీవ్రత వల్ల వివిధ రకాల వ్యాధులు సంభవించగా గత 10 రోజులుగా మళ్లీ వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. గత నెల రోజులుగా వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ప్రజలు పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో అవుట్ పేషెంట్స్ విభాగంలో రోగుల తాకిడి పెరుగుతోంది. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రితో పాటు అమరావతి రోడ్డులోని జ్వరాల ఆస్పత్రికి కూడా రోగుల తాకిడి ఎక్కువగా ఉంటోంది. జిల్లాలో డెంగీ జ్వరాలు కూడా నమోదు అవుతున్నాయి. దోమల తాకిడి తో మలేరియా, డెంగీ కేసులు పెరుగుతున్నాయి. టైఫాయిడ్ కేసులు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయి.

పిహెచ్‌సిలు, గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి, నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లకు జ్వర పీడితుల తాకిడి పెరిగింది. ప్రభుత్వ ఆస్పత్రికి రోజుకు 100 కేసులు వరకు వస్తున్నాయి. అర్బన్ హెల్త్ సెంటర్లకు 10 నుంచి 20 కేసులు వస్తున్నాయి. ప్రైవేటు ఆస్పత్రులకు కూడా పదుల సంఖ్యలో కేసులు వస్తున్నట్టు వైద్యులు తెలిపారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎక్కువ మంది జ్వరాల బారిన పడుతున్నారు. దగ్గు సమస్య వస్తే దాదాపు నెలల పాటు వేధిస్తోందని వ్యాధి గ్రస్తులు వాపోతున్నారు. వీటితో పాటు ఎలర్జి సమస్యలు కూడా వెంటాడుతున్నాయి. చిన్నారుల్లో కూడా వైరల్ ఫీవర్సు ఎక్కువగా వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. పొలాల్లో పంటలు తొలగించడం వల్ల గ్రామాల్లో దోమల తాకిడి పెరుగుతోంది. దోమల తాకిడికి గురైన వారికి మలేరియా, డెంగీ జ్వరాలు వస్తు న్నాయి. మరో వైపు కొంత మంది ఎండ తీవ్రతకు గురై కూడా వడదెబ్బ తగలి జ్వరాల బా రిన పడు తున్నారని వైద్యులు చెబు తున్నారు. ఎక్కువ సేపు ఎండలో ప్రయాణం చేసిన వారికి జ్వరాలు వస్తున్నాయి. గుంటూరులోని వివిధ ఆస్పత్రుల్లో శ్వాస కోశ సంబంధ సమస్యలతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య ఎక్కువగా ఉందని నుమోనియా

2లో

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గుంటూరులో సంఘీభావ ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించు కునే వరకు ఉద్యమిస్తామని కార్మిక, యువజన, విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు.శనివారం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం 700 రోజులు అయిన సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి పిలుపు మేరకు స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్ వరకూ కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు నగర పశ్చిమ ప్రధాన కార్యదర్శి బి. ముత్యాలరావు, ఏఐటియు నగర

2లో

ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

అమరావతి రైతుల అలుపెరగని పోరాటం

వీక్షణం

8లో

యడ్లపాడులో ... పుచ్చలపల్లి సుందరయ్య 20వ జాతీయ స్థాయి పోటీలు

రెండో రోజూ.. ఆకట్టుకున్న నాటికలు

ప్రక్షాళన నాటికలో సన్నివేశం

4లో

లింగంగుంట్ల గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి రజని, కలెక్టర్ తదితరులు

6న పేటకు రానున్న ముఖ్యమంత్రి

ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు తీరు సమీక్ష

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 6వ తేదీన చిలకలూరిపేట రానున్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు తీరుపై సమీక్ష చేయనున్నాను. నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామంలో నిర్వహించే బహిరంగ సభ వేదిక స్థలాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్,శాశనమండలి సభ్యులు తలశిల రఘురామ్, జెసి, ఎస్‌పి తదితరులు శనివారం పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్య మంత్రి రాక సందర్భంలో తీసుకుంటున్న జాగ్రత్తలను జిల్లా ఎస్.పి.రవి శంకర్ రెడ్డి తెలిపారు.

అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న న్యాయవాదులు

ఉత్కంఠ పోరులో కెవికె సురేష్ గెలుపు

ముగిసిన గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

రాష్ట్రంలోనే ఎంతో ఘనచరిత్ర కలిగిన గుంటూరు బార్ అసోసియేషన్‌కు 2023-24 సంవత్సరానికిగాను శుక్రవారం ఎన్నికలు జరిగాయి. ఉత్కంఠ పోరులో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ సభ్యులు కెవికె సురేష్ గెలుపొందారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4.30 గంటలకు ముగిసింది.అనంతరం వెంటనే కౌంటింగ్ ప్రారంభించారు. శనివారం ఉదయం 6.30 గంటల వరకూ కొనసాగింది. సీనియర్ నాయవాది శామ్యూల్‌జాన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. బార్ అసోసియేషన్‌లో మొత్తం 2750 మంది సభ్యులు ఉండగా, 1965 మంది న్యాయవాదులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. వారిలో 1598 మంది న్యాయ వాదులు పోలింగ్‌లో పాల్గొన్నారు. ఈ

2లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సిఆర్‌డిఎ పరిధిలో ఇళ్ల పథకం

లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో సిఆర్‌డిఎ పరిధిలో పంపిణీ చేయనున్న పేదలందరికీ ఇళ్ళ పథకం లబ్ధిదారుల జాబితాలను పట్టాల పంపిణీ కోసం తప్పులు లేకుండా సచివాలయాల వారీగా పరిశీలించే ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సిఆర్‌డిఎ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకంలో పట్టాలు పంపిణీ చేయనున్న తుళ్లూరు, పెదకాకాని మండలాలు, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సచివాలయ ఉద్యోగులకు లబ్ధిదారుల వెరిఫికేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెదకాకాని, తుళ్ళూరు మండలాలు, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్

2లో

వెంటాడుతున్న వైరల్ జ్వరాలు

(మొదటి పేజీ తరువాయి)

వైద్యులు తెలిపారు. జ్వరాలు, జలుబు, ముక్కుకారడం, గొంతు నొప్పి, అలర్జీలతో మహిళలు ఎక్కువగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. చర్మ సంబంధమైన వ్యాధులు కూడా వెంటాడు తున్నాయి. టైపాయిడ్, మలేరియా, డెంగీ కేసుల పెరుగుదల గతంలో కన్నా తక్కువగానే ఉందని వైరల్ ఫీవర్లు ఎక్కువగా వస్తున్నాయని వైద్యశాఖ అధికారులు తెలిపారు. మలేరియా, డెంగీ జ్వరాలపై ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్లు వివరించారు.

లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్ పరిధిలోని పేదలందరికీ ఇళ్ళ పథకం లబ్దిదారులకు సీఆర్డీఏ పరిధిలో ఇంటి స్థలాల పంపిణీకి స్థలం కేటాయించి లేఅవుట్ల ఏర్పాటు ప్రారంభమయ్యిందన్నారు. ఈ ప్రాంతాల్లో లబ్దిదారులను 2020లో ఎంపిక చేయడం జరిగిందని అందువల్ల పట్టాల పంపిణీకి ముందు ఒకసారి లబ్దిదారుల పరిశీలన నిర్వహించాల్సి ఉందన్నారు. వెరిఫికేషన్ కోసం ప్రత్యేకంగా ఒక యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించేలా నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వివరాల నమోదుపై బందాలు సీరియస్‌గా దష్టిపెట్టి సర్వే చేయాలన్నారు. అర్హత ఉన్న వారికి లబ్ది అందలేదని ఫిర్యాదులు అందితే సంబంధిత బందాలను వ్యక్తిగతంగా బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, ఎన్ఐసీ అధికారి బిమల్ కుమార్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ శారద, పెదకాకాని తహశీల్దార్ రత్నం, మంగళగిరి తహశీల్దార్ రామ్ ప్రసాద్, తాడేపల్లి తహశీల్దార్ నాగిరెడ్డి, తుళ్ళూరు తహశీల్దార్ ఫణింద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు ఆర్.అంజిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి, ఏఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకష్ణమూర్తి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి యన్.వి.కష్ణ, నల్లమడ రైతుసంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, ఎల్ఐసి యూనియన్ నాయకులు వివికె సురేష్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సుదీర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శివలి, తదితరులు ప్రసంగించారు. గత 700 రోజులుగా కార్మికులు, ప్రజల ఉద్యమ ఫలితంగా కేంద్రం ప్రైవేటీకరణ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ప్రభుత్వం తన మొండి వైఖరి మార్చుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏమీ మాట్లాడకుండా మోడీకి సాగిలపడిందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా పల్లెత్తు మాట కూడా మాట్లాడట్లేదన్నారు. ఇదే వైఖరి అవలంబిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు, బుజ్జి, సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కట్లగుంట శ్రీనివాసరావు, నాయకులు ఆది నికల్సన్, షేక్ మస్తాన్‌వలి, షేక్ ఖాశీంవలి, మెడికల్ రిప్రజెంటెటీవ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ సలీమ్, అధ్యక్షులు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు: అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పోస్టు కోసం ఒక సంవత్సరంపాటు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయటానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారధి ఒక ప్రకటనలో కోరారు.ఎంపికైన వారికి రూ.25వేల వేతనం ఉంటుందన్నారు.దరఖాస్తులను ఛైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, గుంటూరు చిరునామాకు పంపాలన్నారు. ఈనెల 6వ తేదీలోగా దరఖాస్తులు అందించాలన్నారు. వివరాల కోసం జిల్లా కోర్టు వెబ్‌సైట్ http/districts.ecourts.gov.in/gunturను సందర్శించాలన్నారు.

ఉద్రిక్తంగా మారిన టిడిపి బంద్, ర్యాలీ

- ర్యాలీని అడ్డుకుని అరెస్టులు చేసిన పోలీసులు
- మరో వైపు ఆలపాటికి వ్యతిరేకంగా వైసిపి నినాదాలు

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు , కార్యకర్తలు

ప్రజాశక్తి-తెనాలి:పట్టణంలో టిడిపి చేపట్టిన బంద్ ర్యాలీ ఉద్రిక్తతకు దారి తీసింది. భారీగా పోలీసలు మొహరించి అరెస్ట్‌ల వరకూ వెళ్ళింది. మరో వైపు వైసిపి కౌన్సిలర్లే తమపై దాడి చేశారని, టిడిపి కుల రాజకీయలు చేస్తోందని వైసిపి కూడా నిరసన వ్యక్తం చేసింది. మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శుక్రవారం జరిగిన సాధారణ సమావేశంలో టిడిపి కౌన్సిలర్ పై వైసిపి కౌన్సిలర్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇది చిలికి చిలిక గాలివానగా మారింది. వాస్తవానికి కౌన్సిల్ సమావేశంలో సింగిల్ టెండర్‌లను ఎలా ఆమోదిస్తారంటూ టిడిపి కౌన్సిలర్ దేశు యుగంధర్ ప్రశ్నించారు. దానికి చైర్‌పర్సన్‌కాని, మున్సిపల్ అధికారులు గాని సమాదానం చెప్పాల్సిన అవసరం ఉంది. పట్టణ బంద్‌లో భాగంగా ఆర్యవైశ్య సంఘాల ప్రముఖులతో కలిసి టిడిపి శ్రేణులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దేశు యుగంధర్ నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీ విషయం తెలుసుకున్న వైసిపి కూడా మున్సిపల్ కార్యాలయం వద్ద నరిసన తెలిపింది. ఇరుపక్షాల నిరసనలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలీసులు ఒకింత అత్యుత్సాహం కూడా ప్రదర్శించి, టిడిపి ర్యాలీని అడ్డుకున్నారు. రూటు మార్చాలని, ఆంక్షలున్నాయంటూ వారిని వారించే ప్రయత్నం చేశారు. దీనిపై ఆగ్రహించిన టిడిపి శ్రేణులు రోడ్డుపైనే బైఠాయించారు. ఈలోగా పోలీసులు, స్పెషల్ పోర్స్ అక్కడికి చేరుకుని ఏకంగా అరెస్టులకు తెరతీశారు. టిడిపి శ్రేణులను బలవంతంగా లాక్కెళ్ళి వాహనాల్లో స్టేషన్‌కు తరలించారు. తరువాత వ్యక్తిగత పూచీ కత్తుపై వారిని పంపంచి వేశారు.

టిడిపి శ్రేణుల అరెస్ట్‌లపై ఆ పార్టీ నాయకుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. పోలీసులను తీవ్రంగా ప్రతిఘటించారు. తమను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలంటూ నినాదాలు చేశారు. ఈనేపథ్యంలో పసుపులేటి త్రిమూర్తి, మహ్మద్ ఖద్దూస్, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డూండీ రాకేష్ బలవంతంగా పోలీసులు బస్‌లో ఎక్కించారు. వారిని తోసుకుంటూ రాజేష్ కిందపడి అస్వస్థతకు గురయ్యాడు. ఈనేపథ్యంలో ఆయన దాదాపుగా అర్ధగంట సేపు రోడ్డుపైనే పోలీసుల ఏకపక్ష వైఖరిపై నిరసన తెలిపారు. అక్కడి నుంచి వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయానికి చేరుకుని అక్కడ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య సామాజిక వర్గంపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉంటే ఆర్యవైశ్య సంఘాల్లోని వైసిపి నేతలు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం ఆర్యవైశ్య సామాజిక వర్గంపై జరిగిన దాడులకు నిరసనగానే దీక్ష చేస్తున్నట్లు ప్రకటించటంతో, ఆ సామాజిక వర్గం మినహా అంతా బయటకు వచ్చేశారు. ఆయనతోపాటు పెండేల వెంకట్రావ్, మద్ది మల్లిఖార్జునరావు తదితరులున్నారు. ఈ లోగా పోలీసులు అతని దీక్షను భగ్నం చేసి,అరెస్ట్ చేసి కొల్లిపర పోలీస్ స్టేషన్‌కు తలరించారు. పోలీసులు అరెస్టులు, నిరసనలు తెలుసుకున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆమ్మవారి ఆలయంలో నిరసన చేస్తున్న రాకేష్‌ను పరామర్శించారు. అయితే పార్టీల కచ్చితంగా ఆర్యవైశ్య సామాజిక వర్గంపై జరిగిన దాడులకు నిరసనగా దీక్ష చేస్తున్నట్లు రాకేష్ చెప్పటంతో ఆయన కూడా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

తొలగించిన అర్హుల ఓట్లను జాబితాలో చేర్చండి

వినుకొండలో టిడిపి నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-వినుకొండ:రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు సమాధి కట్టడం ఖాయమని, ఓటమి భయంతో టిడిపి సాను భూతిపరుల ఓట్ల తొలగింపు లక్ష్యంగా వైసిపి వ్యవహరిస్తోం దని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. అర్హుల ఓట్లు తొలగింపును ఖండిస్తూ టిడిపి ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ చేప ట్టారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పివి సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన నిరసన ర్యాలీలో ముఖ్య అతిథిగా జీవి ఆంజనేయులు పాల్గొ న్నారు. ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా టిడిపి శ్రేణులు నినదిస్తూ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి శివయ్య స్తూపం నరసరావుపేట ప్రధాన రహదారిగా ర్యాలీ తహ శీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జివి ఆంజనేయులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి, టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొల గిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 6 వేల ఓట్లు తొలగించారని అన్నారు. వినుకొండలో వైసిపి కౌన్సిలర్‌గా వ్యవ హరిస్తున్న వారికి గ్రామాల్లో ఓట్లు ఉన్నాయని, వైసిపి అనుకూల వ్యక్తుల డబల్ ఎంట్రీ ఓట్లు తొలగించాలంటూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసినా తొలగించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. టిడిపి సానుభూతిపరులైన వారు గ్రామాల్లో స్థానికంగా స్థిర నివాసముంటూ తల్లిదండ్రులు వ్యవ సాయ పనులు చేసుకుంటున్నారని, వారి పిల్లలు ఉద్యోగం, ఉపాధి రీత్యా వేర్వేరు ప్రాంతాలకు వెళితే ఆ ఓట్లను సమాచారం లేకుండా తొలగించడం చట్ట విరుద్ధమని అన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎందరో పొట్టకూటి కోసం వలస వెళ్తే వారి ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. బిఎల్‌వోలు, వీఆర్వోలు సిబ్బంది అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా అర్హుల ఓట్లను తొలగిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హుల ఓట్లను తొలగిస్తే అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలగించిన అర్హుల వోట్లను వెంటనే జాబితాలో చేర్చాలని, లేనిపక్షంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. ఓటమి భయం పట్టుకున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించడం దుర్మార్గమని దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని ఆంజనేయులు సవాల్ విసిరారు. అనంతరం విను కొండ తహశీల్దార్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.నాగేశ్వరరావు, జి.గోవింద నాయక్, శమిం ఖాన్, పి.సైదారావు, పి.పూర్ణచంద్రరావు, జి.సాంబశివ రావు, ఎం.సుబ్బారావు, బి.అంజి రెడ్డి, ఎం.మురళీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠ పోరులో కెవికె సురేష్ గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో టిడిపి లీగల్ సెల్ తరుపున రాష్ట్ర టిడిపి లీగల్‌సెల్ సభ్యులు, న్యాయవాది కెవికె.సురేష్ 35 ఓట్ల ఆదిక్యతతో గెలుపొందారు. ఆయనపై పోటీ పడిన వైసిపి లీగల్‌సెల్ సభ్యులు కాసు.వెంకటరెడ్డి పరాజయం పొందారు. కెవికె సురేష్‌కు 769 ఓట్లురాగా, కాసు వెంకటరెడ్డికి 734 ఓట్లు వచ్చాయి. వీరితో పాటు అధ్యక్ష స్థానానికి పోటీ పడిన తోట సంగమేశ్వరరావుకు 18 ఓట్లు, మంగళపూరి శ్రీనివాసరావుకు 57 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో టిడిపి లీగల్ సెల్ న్యాయవాదుల అవిరళ కృషితో సురేష్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో న్యాయవాదులు, మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు ఉన్నారు. ఉపాధ్యక్ష పదవికి పోటీ పడిన దాసరి ఉమామహేశ్వరరావుకు 752ఓట్లు, బి.వి.గౌరీశంకర్‌కు 611ఓట్లు, డాక్టర్ చింతా రామకోటిరెడ్డికి 194ఓట్లు వచ్చాయి. దీంతో 141 ఓట్ల మెజారిటీతో ఉమామహేశ్వరరావు గెలుపొందారు. ఇక ప్రధాన కార్యదర్శి స్థానానికి పోటీ పడిన ఆర్.నాగవంశీకృష్ణ 835 ఓట్లు రాగా 432 ఓట్లు మెజార్టీతో గెలుపొందాడు. సమీప ప్రత్యర్థి కంచర్ల బాబుకు 403, మాలెంపాటి సురేంద్రబాబుకు 309 ఓట్లు వచ్చాయి. కోశాధికారి స్థానానికి పోటీ పడిన జి.విజయరాజకుమార్‌కు 686, వై.తిరుపతయ్యకు 461, పి.యేసుప్రసాద్‌కు 382 ఓట్లు వచ్చాయి. 225 ఓట్లు మెజార్టీతో విజయరాజకుమార్ గెలుపొందారు. లైబ్రరీ సెక్రెటరీ స్థానానికి జి.శ్యామ్‌రత్నరాజ్‌కు 680 ఓట్లు, వి.దినేష్‌కు 475 ఓట్లు, ఐ.విజయవర్మకు 299 ఓట్లు రాగా 205 ఓట్ల మెజార్టీతో జి.శ్యామ్‌రత్నరాజు గెలుపొందారు. స్పోర్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ స్థానానికి పోటీ పడిన జి.అశోక్ ఆనంద్‌కు 765 ఓట్లు, సయ్యద్ ఇస్మాయిల్‌కు 671 ఓట్లు వచ్చాయి. 94 ఓట్లతో అశోక్ ఆనంద్ గెలుపొందారు. మహిళా ఎగ్జిక్యూటివ్ స్థానానికి పి.కుమారి అలియాస్ నంద 738 ఓట్లు, పులి ప్రత్యూష 736 ఓట్లు సాధింగా రెండు ఓట్లతో నంద గెలుపొందారు.సీనియర్ ఎగ్జిక్యూటివ్ స్థానానికి పటీ పడిన యం.ఆదిలక్ష్మికి 837 ఓట్లు, జి.అనురాధకు 728 ఓట్లు, జి.విజయ్‌కుమార్ 688 ఓట్లు, పి.బాబూరావు 602 ఓట్లు, ఎండి.దాదా కరీంకు 547 ఓట్లు వచ్చాయి. యం.ఆదిలక్ష్మి, అనురాధ, విజయ్‌కుమార్, బాబూరావు వరుసగా 1, 2, 3, 4 స్థానాలతో విజయం సాధించారు. జూనియర్ ఎగ్జిక్యూటివ్ పి.రాజేష్‌లింగంకు 769 ఓట్లు, రాయపూడి శ్రీను అలియాస్ గుండు శ్రీనివాసరావు 581 ఓట్లు, ఎల్.మారుతీ శివనాగప్రసాద్ 501 ఓట్లు జి.బిల్లీ గ్రహం ఇసాక్ 407 ఓట్లు, జి.శ్రీలక్ష్మికి 511 ఓట్లు వచ్చాయి. రాజేష్‌లింగం, రాయపూడి శ్రీనుకు, శ్రీలక్ష్మి వరుసగా 1, 2, 3 స్థానాలు సాధించారు.

మాచర్ల-నర్సరావుపేటకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు

డిపో మేనేజర్ పిచ్చయ్య

ప్రజాశక్తి-మాచర్ల :మాచర్ల నుండి నర్సరావుపేటకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడుపుతున్నట్లు డిపో మేనేజరు పిచ్చయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు మీడియా ప్రతినిధులు, ప్రజలు ఫిర్యాదు చేసి, జిల్లా కేంద్రమైన నర్సరావుపేటకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరిన మీదట, కలెక్టర్ ఆదేశాలతో మాచర్ల నుండి నర్సరావుపేటకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. మాచర్ల నుండి జిల్లా కేంద్రమైన నర్సరావుపేటకు ఉదయం 6 గంటలకు, 11 గంటలకు, సాయంత్రం 4 గంటలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డ్రీమ్ విలేజ్ సేవలు హర్షణీయం

- మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు

ప్రజాశక్తి-మాచర్ల :డ్రీమ్ విలేజ్ సోసైటీ చేస్తున్న సామాజిక సేవలు హర్షణీయమని మున్సిపల్ కమీషనర్ ఆన్నారు. శనివారం ఉదయం డ్రీమ్ విలేజ్ సోసైటీ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలోని విద్యార్థినీలకు మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు 10వ తరగతి పరీక్షలు వ్రాసేందుకు అవసరమైన మెటిరియల్‌ను అందజేశారు. కమీషనర్ ఇవి రమణబాబు మాట్లాడుతూ సోసైటీ చీఫ్ కో-అర్డినేటర్ కొండూరు సుధాకరబాబు విద్యార్థులకు పరీక్షలు వ్రాసేందుకు అవసరమైన ప్యాడ్స్, పెన్నులు, ఇతర కిట్‌ను అందజేయటం పట్ల వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్‌డబ్ల్యూఓ టివి సుజాత కుమారి, హెడబ్ల్యూఓ పి సుమణి, మాజీ కౌన్సిలర్ లెనిన్ బాబు, సోసైటి ఛైర్మన్ ఎండి ఖాశీమ్, ప్రతినిధులు రాంబాబు, మేరి రత్నకుమారి,అబ్దుల్లా,గ్లోరి, దీక్షిత్ పాల్గోన్నారు.

దంపతులకు షష్టి పూర్తి వేడుక

ప్రజాశక్తి-సత్తెనపల్లి: కుమార్తెలు,అల్లుళ్ల ఆధ్వర్యంలో పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగి కోరంపల్లి హనుమంతరావు, తిరుపతమ్మ దంపతులకు 60 వసంతాల షష్టిపూర్తి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని 6వ వార్డు గుంటూరు మేస్త్రి బజార్లో నివాసం ఉంటున్న మెడికల్ అండ్ హెల్త్‌లో రిటైర్డ్ ఉద్యోగి కోరంపల్లి హనుమంతరావు,తిరుపతమ్మల వివాహ జీవితం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా షష్టిపూర్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు గంగారపు వెంకట్రావు దంపతులు, మాతంగి సాంబశివరావు, సిద్ధార్థ శ్రీనివాస్, లక్ష్మీ టాకీస్ తిరుపతయ్య, డాక్టర్ అరుణ కుమారి, జస్టిస్, ఆర్ .సీతారామయ్య,ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్ బాబు, కోటేశ్వరి,చింతపల్లి వెంకటరావ దంపతులు, గద్దె మురహరి రావు దంపతులు, ఎం. వెంకటేశ్వ రరావు దంపతులు, వి. ప్రసాద్ దంపతులు ,కేబీఆర్ కే ప్రసాద్, జోజిరెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డు

అడ్డ రోడ్డు కబ్జా..

- రూ.60 లక్షలు విలువ చేసే స్థలానికి ఎసరు
- అధికార పార్టీ మహిళ హస్తం ఉందనే ఆరోపణ
- అధికారులకు అర్జీ అందజేసిన స్థానికులు

ఆక్రమణకు గురైన రోడ్డు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని మహానాడు 13, 14 రోడ్డులో ఉన్న అడ్డరోడ్డును (ముళ్లపూడి ర్యాంపు) కాజేయడానికి పక్కా స్కెచ్ ఏర్పాటు చేశారు. ఏకంగా 200 గజాల రోడ్డును హాంఫట్ చేయడానికి పావులు కదిపారు. గతంలో వైసిపి మహిళా నాయకురాలు ఈ స్థలాన్ని (రోడ్డును) కబ్జా చేయడానికి ప్రయత్నించారు. అప్పట్లో స్థానికులు నిలదీయడంతో వెనక్కి తగ్గారు. వెనక్కి తగ్గినట్టే తగ్గి పిడుగురాళ్లకు చెందిన కారంపూడి శ్రీనివాసరావును రంగంలోకి దించి మేడ బాల నరసింహారావు, తండ్రి వీరయ్య, కుమార్తె దుర్గాభవానీ పేరిట నడిరోడ్డుపై ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ స్థలం తమదని, దీనిని అతిక్రమించి ఎవరైనా ముందుకు వస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఫ్లెక్సీలో వేశారు. తెల్లారి పాటికి ఫ్లెక్సీ వెలిసేసరికి స్థానికులు అవాక్కయ్యారు. వెంటనే అధికారులను కలిశారు. స్థానిక సచివాలయంలో అర్జీ అందజేశారు. ఎంటిఎంసి కమిషనర్‌ను కలవడానికి శుక్రవారం స్థానికులు మంగళగిరి వెళ్లారు. అంతకు ముందు ఆ స్థలం వద్ద ఆక్రమణలు అన్యాయమని స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఈ (రోడ్డును) స్థలాన్ని ఆక్రమించిన ఓ మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంటానంటూ బెదిరించింది. ఈ రోడ్డుకు అడ్డు వస్తే తన చావుకు మీరే కారణమని చెప్పి చనిపోతానని, వెనక్కి వెళ్లకపోతే ఎస్‌సి, ఎస్‌టి కేసు పెడతానని బెదిరించింది. అయినా వెనక్కి తగ్గని స్థానికులు రోడ్డుగానే ఉంచాలని పట్టుబట్టారు. ఈ రోడ్డుకు సంబంధించిన డాక్యేమెంట్లు ఏమున్నాయో తేలాలని నిలదీశారు. ఈ రోడ్డుకు సంబంధించి కాగితాలు అధికారుల వద్ద ఉన్నాయని, వారే సమాధానం చెబుతారని స్థానికులు చెప్పారు. ఇది రోడ్డని, మాస్టర్ ప్లాన్‌లో క్లియర్‌గా ఉన్న విషయాన్ని ఆధారాలతో సహా స్థానికులు బయటపెట్టారు. ఏ విధమైన కాగితాలు లేకుండా లక్షలాది రూపాయల విలువైన రోడ్డు స్థలాన్ని కొట్టేస్తున్న సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం నుంచి ఈ ఆక్రమణల పర్వం జరగుతున్నా ఆ ప్రాంతంలో ఉద్రిక్తత ఏర్పడినా అధికారులుగానీ, పోలీసులుగానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు. ఈ ఆందోళనలో స్థానికులు కొట్టె కరుణాకరరావు, పి.గిరిజ, ఎస్.సుధాకర్, దొడ్డిపాటి వెంకటేశ్వర్లు, కె.ధనళక్ష్మి, వి.సువర్చల, కె.చంటి, కె.రాఘవులు, రాజేశ్వరి, కఠారి ఏడుకొండలు, గుటిపాటి సుబ్బారావు, వాకా రాఘవ తదితరులు పాల్గొన్నారు.

దారిగానే వదిలేయాలి : సిపిఎం

ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన అడ్డరోడ్డును రోడ్డుగానే వదిలేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టె కరుణాకరరావు తెలిపారు. ఆక్రమణదారుల వెనుక అధికార పార్టీకి చెందిన ఓ మహిళ ఉండటం బాధాకరమన్నారు. ఆక్రమణలు, అన్యాయాలు అరికడతామని చెబుతున్న ఎమ్మెల్యే దీనిపై వెంటనే జోక్యం చేసుకుని రోడ్డును రోడ్డుగానే వదిలివేయాలని కోరారు. లేకపోతే స్థానికులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎంటిఎంసి కమిషనర్ వివరణ

మహానాడు అడ్డరోడ్డు ఆక్రమణపై స్థానికులు ఎంటిఎంసి కమిషనర్ శారదాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆమె స్పందిస్తూ తమ సిబ్బందిని పంపి అక్కడ ఉన్న పరిస్థితిని పరిశీలిస్తామని చెప్పారు. ఆక్రమణదారుల ఎవరైనా ఉపేక్షించబోమని తెలిపారు. దీనిపై చట్టపరంగా ముందుకు వెళ్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు.

ఆటో బోల్తా పడి మహిళ మృతి

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఆటో బోల్తా పడి ఒక మహిళ మృతిచెందగా ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని మాదల చప్టా వద్ద శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన కొరబండి శాంతకుమారి(33) అలియాస్ పెద్దమ్మాయి అదే గ్రామానికి చెందిన కల్పనను తెల్లవారుజామున ఆటోలో సత్తెనపల్లిలో వదిలిపెట్టేందుకు వెళుతుండగా మాదల చప్టా వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. శాంతకుమారి అక్కడికక్కడే మృతిచెందగా కల్పనకు,ఆటో డ్రైవర్ నవీన్‌కు గాయాలయ్యాయి. శాంతకుమారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించి మృతురాలి తండ్రి అంకారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.

యువతి అదృశ్యం

ప్రజాశక్తి-ఫిరంగిపురం

ఫిరంగిపురం గ్రామం ఎస్‌టి కాలనీ కి చెందిన మేడా నాగేశ్వరరావు కుమార్తె మేడ తిరుమల గత నెల 27వ తేదీన నుంచి కనిపించడం లేదని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 27 వ తేది ఉదయం 10 గంటలకు ఫిరంగిపురం చర్చి పక్కన గల గోల్డెన్ బేకరీలో ఐస్ క్రీమ్ కొనుక్కోవడానికి అని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, ఎక్కడా ఆచూకి తెలియకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని పోలీసులు తెలిపారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఫోటోలో తెలిపిన మహిళ ఆచూకీ తెలిసినవారు ఫిరంగిపురం పోలీస్ స్టేషన్‌లో తెలపాలని పోలీసులు కోరారు.

మునమాకలో పిడుగు పడి దగ్ధమౌతున్న వరి కుప్పవాము

విప్పర్ల పల్లి రోడ్డుకు మధ్యలో విరిగిపడిన చెట్టు

పిడుగుపాటుకు ఒకరు మృతి

- మునమాకలో వరికుప్ప వాము దగ్ధం
- ఈదురు గాలులకు పడిపోయిన చెట్లు
- రాక పోకలకు అంతరాయం

ప్రజాశక్తి- నకరికల్లు: పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చాగల్లు గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలు కారణంగా పిడుగులు పడ్డాయి. గ్రామానికి చెందిన చందా నాగరాజు పొలం పనులు చేసుకుంటూ ఉండగా పిడుగుపడి పడటంతో మృతి చెందారు.

రొంపిచర్ల: మండలంలో శనివారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. మునమాకలో పిడుగు పడి వరి కుప్పవాము దగ్ధమైంది. గత కొద్ది రోజులుగా ఉరుములు, మెరుపులతో వర్షం కురవటం వలన రైతులు కళ్ళాల్లో ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి పంటలను కాపాడు కోవడానికి నానా తంటాలు పడ్డారు. ఆయా పంటల తడవకుండా వాటిపై పరదాపట్టలు కప్పారు. ఈదురు గాలులకు మండలంలో మునమాక – విప్పర్లపల్లి గ్రామాల మధ్య గల చెట్లు పడిపోయి రోడ్డుకు అడ్డంగా ఉండటం వలన ఆయా గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెట్లు పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వలన మొక్కజొన్న, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతామని, ఇంతటితో ఆగిపోతే బాగుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భర్త, అత్తమామల వేధింపులు తాళలేక వివాహిత మృతి

ప్రజాశక్తి -ఫిరంగిపురం: భర్త, అత్తమామల వేధింపులు తాళలేక వివాహిత ఉరేసుకుని మృతి చెందిన సంఘటన స్థానిక ఫిరంగిపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం ఫిరంగిపురం గ్రామానికి చెందిన పామిశెట్టి విమల కుమారి ఆమె భర్త జ్ఞాన ప్రకాష్‌లు స్థానిక సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద వేలాంగణి భోజనం హోటల్ పెట్టుకుని వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. వీరికి మరియజోస్విన్ అనే కుమార్తె కలదు. ఆమెను 2019వ సంవత్సరంలో ఫిరంగిపురం గ్రామానికి చెందిన మాదాను బాలసౌరి, శాంతా జ్యోతిల కుమారుడు నవీన్ శౌరికి ఇచ్చి వివాహం చేశారు. వారికి ఒక ఆడపిల్ల జన్మించింది. మరియజోస్విన్‌ను భర్త, అత్త, మామ, ఆడబిడ్డలు శారీరకంగా మానసికంగా వేధింపులకు గురిచేయడం వలన వాటిని తట్టుకోలేక సుమారు ఏడాదిన్నర క్రితం ఆమె పుట్టింటికి వచ్చి తల్లిదండ్రుల వద్దనే ఉంటుంది. శుక్రవారం ఉదయం ఉరి వేసుకుని మృతి చెందింది. తన కుమార్తె మరణానికి కారణం తన భర్త, అత్త, మామ, ఆడబిడ్డలే వేధింపులేనని మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిరంగిపురం ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణ రెడ్డి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పురపాలక సంఘ కార్యాలయం, చిలకలూరిపేట

ఆసక్తి వ్యక్తీకరణ నోటీసు

EOI Notice No.2/2022-23 తేది: 31-03-2023

చిలకలూరిపేట పురపాలక సంఘమునకు సంబంధించి అమృత్ 2.0 పథకము రెండవ విడతగా 1. Providing Water Supply Improvement Scheme in Chilakaluripet Municipality town and newly merged villages under AMRUT 2.0, 2. Construction of various capacities Sewerage Treatment Plants in Chilakaluripet Municipality under AMRUT 2.0 పని పూర్తి అంచనాలు డ్రాయింగ్ మరియు టైపు డిజైన్లతో కూడిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డి.పి.ఆర్) తయారు చేసి ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణ తెలుపవలసినదిగా నిష్ణాతులైన కన్సల్టెన్సీ ఏజెన్సీ వారిని కోరడమైనది. సదరు ప్రతిపాదనలు 06-04-2023 తేదీన సాయంత్రం 4-00 గం.లలోపు సీల్డ్ కొటేషన్లు ద్వారా అందజేయవలెను. ఇంకనూ ఏవైనా సాంకేతిక అంశముల కొరకు పురపాలక సంఘ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- కమీషనరు,
చిలకలూరిపేట పురపాలక సంఘము

మహారాజశ్రీ తెనాలి XI th అడిషనల్ డిస్ట్రిక్ట్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
M.V.O.P. 24/2022

బిట్వీన్
Shaik Meharun and others ... పిటీషనర్స్
ఎదిరి
Ravi Srinivasa Rao & others ... రెస్పాండెంట్స్
To,
R3 : T.Srinivasa Rao, S/o Subba Rao, D.No. 16-14-7, Old Guntur, Guntur District.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 27-4-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది: 27-4-2023

ఇట్లు
మెరుగోలు బాబావలి,
పిటీషనర్ తరఫు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 98483 63530.

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 946/2022

బిట్వీన్
వణుకూరి నాగిరెడ్డి ... వాది
అండ్
ఉన్నం రామస్వామి ... ప్రతివాది
నోటీసు టు :
ఉన్నం రామస్వామి S/o నాగభూషణం, అడ్రస్సు : C/oవి.వీరరాఘవులు, R/o డోర్‌నెం. 8-176, పెనుమాక, తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా – 522501

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై శ్రీ కోర్టువారి నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసుగా పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున సదరు ప్రతివాది పై నెంబరు దావా నందు ది.10-4-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టువారి ముందు స్వయంగా గానీ, మీ తరఫున న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 10-4-2023

ఇట్లు
పి.రవికుమార్,
వాది తరఫు న్యాయవాది, విజయవాడ.

ప్రకటన
మహారాజశ్రీ నర్సరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ. నెం. 118/2022 ఇన్
ఓ.యస్.నెం. 568/2017

బిట్వీన్
1) గుంజి రాఘవమ్మ మరియు 9 ఇతరులు
... పిటీషనర్/ ప్లైయింటిఫ్
1) గుంజి వెంకాయమ్మ (డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్
R4) కోటికాల సుందరరావు, తండ్రి కొండయ్య, బిజినెస్, డోర్ నెం. 11-29-15, నియర్ చెక్‌పోస్టు, వడ్డెపాలెం ఏరియా, నర్సరావుపేట మండలం, పల్నాడుజిల్లా.

సదరు పై నెంబరు దావాలో ఇందలి ప్రతివాదుల మీద పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ఈ పిటీషన్ వ్యవహారం తెలిసికూడా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియపరచడమైనది. ది. 13-4-2023వ తేదీకి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
గమనిక : శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదా: 13-4-2023

ఇట్లు
శ్రీగిరిరాజు నాగేశ్వరరావు, (SGSPNR)
పిటీషనర్ తరఫు న్యాయవాది,
నర్సరావుపేట, పల్నాడుజిల్లా.
సెల్ : 94410 81262.

రెండోరోజూ.. ఆకట్టుకున్న నాటికలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట/యడ్లపాడు

పుచ్చలపల్లి సుందరయ్య 20వ నాటకోత్సవాలలో భాగంగా యడ్లపాడులో రెండో రోజు శనివారం నాడు ఎం.వి. చౌదరి కళా వేదికపై నాటిక పోటీలు జరిగాయి. అధ్య క్షులుగా

ముత్తవరపు సురేష్ బాబు వ్యవహరించారు. మొద టిగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొదటి నాటికగా విజయవాడ న్యూ స్టార్ మోడరన్ ఆర్ట్స్ థియేటర్ వారి 'కపిరాజు నాటిక' ప్రదర్శించారు. ఈ నాటిక రచన డాక్టర్ ఎం.ఎ న్.చౌదరి, దర్శకత్వం పి.దివాకర్ ఫణీంద్ర. ఈ నాటి కలో 20 మంది కళాకారులు నటించారు.దీనికి రెమ్యునేషన్,

మెమొంటోను నర్రా బాల చౌదరి చేతుల మీదుగా రచయి తకు అందజేశారు. అనంతరం ప్రోత్స కారులకు నాటకోత్సవ కమిటీ సంస్థ మెమొంటోలు కార్యక్రమం జరిగింది. దాతలను ఘనంగా సన్మానించి ప్రత్యేక అహ్వానితుల చేతులా మీదుగా వారికి జ్ఞాపికలు అందజేశారు. పది మంది ప్రేక్షకులకు బహు మతులు అందజేశారు.డాక్టర్ చిట్టినేని లక్ష్మినారాయణకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం అలోకం పెద్దాబాయి,పారా అశోక్ చేతులమీదుగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. రెం డోవ నాటిక ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి 'ప్రక్షాళన' ప్రదర్శించారు. దీని రచన, దర్శకత్వం చెరుకూరి సాంబశివ రావు. మూడోవ నాటిక అరవిందా ఆర్ట్స్ వారి 'వెండి అం

చులు' ను ప్రదర్శించారు. మూలకథ సత్యవతి., నాటకీకరణ వల్లూరి శివప్రసాదరావు. దర్శకత్వం గంగోత్రి సాయి. నాటకోత్సవాల్లో భాగంగా చివరి రోజున ఆదివారం ప్రత్యేక అతిథులుగా కేరళ ఫిలిం కార్పొరేషన్ చైర్మన్, మల యాళ సినీ దర్శకులు, శాజీ నీలకంఠన్ కరుణ, సినీ దర్శకులు సి.ఉమా మహేశ్వరరావు హాజరవుతున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వా హకులు తెలిపారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను మండల కేంద్రంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ పాల్గొన్ని మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యవ సాయ చట్టాలను, కార్మిక, కర్షక చట్టాలను తుంగలో తొక్కుతోందని విమర్శించారు. ఈ విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. సిఐ టియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయ కులు టి.అమర లిం గేశ్వరరావు, నరసింహా రావు, నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు

ప్రజాశక్తి-మాచర్ల

ఈ నెల 5వ తేదీన ఢిల్లీలో జరిగే నిం సన ప్రదర్శనకు మాచర్ల నుండి సిఐటియు ప్రతినిధులు శనివారం తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయ కులు బండ్ల మహేష్ మాట్లా డుతూ దేశ సంపదను కేంద్ర ప్రభుత్వం ఆదాని లాంటి కార్పోరేట్లకు కట్టబెట్టే విధానాలను అనుసరిస్తోందన్నారు. మోడీ ప్రభు త్వం ఒంటి ఎద్దు పోకడతో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్ల కోసం పని చేస్తోందని విమర్శి:చారు. ఎల్.ఐ.సి, ఉద్యోగుల ప్రావిటెండ్ ఫండ్ లాంటి వాటి నిధులను కూడా ఆదానికి, కార్పోరేట్స్‌కు తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో నిర్వ హిస్తున్న ఆందోళనను జయప్రదం చేసేం దుకు మాచర్ల సిఐటియు శాఖ నుండి పలువురు ప్రతినిధులు శనివారం ఢిల్లీ తరలివెళ్ళినట్లు తెలిపారు. ఢిల్లీ తరలివెళ్ళిన వారిలో ఎన్.లక్ష్మయ్య, వెంకటరత్నం, వేముల వెంకటరావు, శోభన్‌కుమార్, వై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో మాట్లాడుతున్న రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ

ప్రజాశక్తి- క్రోసూరు

చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) నాయకులు కంభం పాటి మల్లికార్జునరావు, చిలక యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'కి తరలివెళ్లిన నాయకులు, రైతులు, కార్మికులు

ప్రజాశక్తి-నరసరావుపేట

ఈ నెల 5 న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం నరసరావుపేట నుండి పల్నాడు జిల్లా కు చెందిన 200 మందికి పైగా చలో ఢిల్లీకి తరలి వెళ్లారు. ఢిల్లీ వెళ్లేందుకు నరసరావుపేట నుండి విజయవాడ బయలు దేరిన నాయకులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, కార్మి కులకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ జెండా ఊపి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించడంపై నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని రైతులకు మద్దతు ధర చట్టం, రుణమాఫీ, పంటల బీమా, ఉపాధి హామీ కింద కూలీలకు 200 రోజులు పాటు పని కల్పించి రోజుకు రూ. 6 వందలు వేతనం ఇవ్వాలి డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఈ నెల 5 న లక్షలాది మంది పోరాటం చేసు న్నట్లు పేర్కొన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. హనుమంత రెడ్డి, ఎస్ ఆంజనేయ నాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు,నాయకులు పిచ్చారావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి టి పెద్దిరాజు ఆధ్వర్యంలో రైతులు, కౌలు రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు తరలివెళ్లారు.

జెండా ఊపి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్

చేజర్ల నుండి 45 మందికి పైగా ఢిల్లీకి

నకరికల్లు మండలం చేజర్ల గ్రామం నుండి 45 మందికి పైగా చలో ఢిల్లీ తరలి వెళ్ళటం అభి నందనీయమనిగుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. చేజర్ల గ్రామ రైతులు వ్యవసాయ కూలీలు భవన నిర్మాణ కార్మికుల స్ఫూర్తితో పల్నాడు జిల్లాలో హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన అన్నారు.

రాహుల్ పై అనర్హత వేటు అప్రజాస్వామికం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామికమని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో వివిధరాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాటా డారు. సభకు పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ అధ్యక్షత వహించారు.సిపిఎం మహిళా నాయ కురాలు విమల మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి

వచ్చిన తరవాత గిరిజన, ఆది వాసీ మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయన్నారు. అనంతరం పలు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు బీజేపీ, వైసిపిల పై ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చంద్రపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చిట్టా విజయ భాస్కర్‌రెడ్డి, దళితగిరిజన బడ్జెట్ నాయకులు చిన్నప్ప, సిపిఐ నాయకులు ఎన్.వేణుగోపాల్, సీనియర్ న్యాయవాది శ్రీనివాసబాబు పాల్గొన్నారు .

పెండింగ్ వేతనాలు చెల్లించండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గ్రామ పంచాయతి వర్కర్స్‌కు పెం డింగ్‌లో ఉన్న ఎనిమిది నెలల వేతనం, నెలకు రూ.2,000 చొప్పున పెంచిన 30 నెలల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని మండలంలోని తుమ్మల చెరువు గ్రామ పం చాయతి పరిధిలోని కార్మికులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎండిఒ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వ హించారు. అనం తరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్య దర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామపంచా యతిలో రోడ్లు, కాలు వలు శుభ్రం చేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలలుగా జీతం ఇవ్వటం లేదని అన్నారు. బకాయిపడ్డ వేత నాలు ఇవ్వమన్న కార్మికులను ఆ గ్రామ సర్పంచ్ భైరపోగు కుమారి, ఆమె భర్త ఏలియా కార్మికులను దుర్భాషలాడుతూ బూతులు తిట్టడం ఏమిటని ప్రశ్నించారు. పెండింగ్ వేతనాలు బకాయిలు వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో పని బంద్ చేసి సమ్మెకు వెళ్తామని ప్రభు త్వాన్ని హెచ్చరిం చారు. విషయంలో పై అధికారులు వెం టనే చేసుకొని బకాయిలు వెంటనే విడు దల చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో గ్రామపంచా యతి వర్కర్స్ బి.రాజేష్, జి.సుందరరావు, బి.సుందరరావు,ఎలీషా, టి.సలో మన్, సామేలు పాల్గొన్నారు.

మోడీ ఘనత వంద లక్షల కోట్లు అప్పు

- తాడేపల్లిలో బైక్ ర్యాలీని ప్రారంభించిన వి.కృష్ణయ్య
- 'చలో ఢిల్లీ' జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

గత ఏడు సంవత్సరాల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నడుపుతున్న నరేంద్ర మోడీ వంద లక్షల కోట్లు అప్పు చేయడమే ఆయన ఘనత అని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య ఎద్దేవా చేశారు. తెచ్చిన వంద లక్షల కోట్లు ఏమయ్యాయో, ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. శుక్రవారం తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్‌నగర్ సెంటర్‌లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో తెలియడంలేదని బిజెపిని ప్రశ్నించారు. ఈ కాలంలోనే కౌలు రైతులు వంద మంది వరకు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. రైతు వ్యతిరేక విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం వేగంగా అమలు జరుపుతుందని దుయ్యబట్టారు. మూడు వ్యవసాయ నల్లచట్టాలను తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేవారు. ఢిల్లీలో సంవత్సరం పాటు జరిగిన స్ఫూర్తిదాయకమైన రైతు పోరాటంతో నల్లచట్టాలను రద్దు చేసుకోగలిగామని చెప్పారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలనే నేటికీ అమలు చేయని ఫాసిస్టు పాలన దేశంలో సాగుతుందన్నారు. మూడు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారని ఆందోళన వ్యకం చేశారు. దేశమంటే ప్రజలనే మాట మరిచి ఆదానీ, అంబానీ సేవలో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. ఇటువంటి దుర్మార్గమైన పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వానికి ఒక్క రోజు కూడా అధికారంలో ఉండే అర్హత లేదన్నారు. దేశ సందపదనంతా కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీని ఇంటికి సాగనంపడానికి ప్రతిఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరల మాటేమిటని ప్రశ్నించారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంటే చోద్యం చూస్తున్నారన్నారు. జిఎస్‌టి పేరుతో రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారని దుయ్యబట్టారు. కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని చెప్పారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని మండిపడ్డారు. గడప దాటితే మనమంతా హిందువులమని బిజెపి చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, వేములు దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, కృష్ణ, ఎం.దుర్గారావు, డి.చినదుర్గారావు, డి.ప్రభాకర్, ఎ.శౌరిబర్తులం, కె.యేషయ్య, కె.మేరి పాల్గొన్నారు. మోటార్ సైకిల్ ర్యాలీ తాడేపల్లి పట్టణంతో పాటు కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, మెల్లెంపూడి, చిర్రావూరు, వడ్డేశ్వరం, కొలనుకొండ, ఇప్పటం గ్రామాల్లో సాగింది.

తాడేపల్లిలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య

ప్రత్తిపాడులో పోస్టర్ ఆవిష్కరణ


మంగళగిరి రూరల్ మండలంలో ప్రచారం

ఫిరంగిపురం మండలంలోని పొనుగుపాడులో..

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చలో ఢిల్లీ కార్యక్రమ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ మంగళగిరి మండల కమిటీల ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు, చిన్న కాకాని, కాజ, పెదవడ్లపూడి, నూతక్కి రామచంద్రపాలెం, గ్రామలలో ప్రచార జాత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు గ్రామంలో రైతు సంఘం నాయకులు టి. ప్రసాద్ రెడ్డి , వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మొసలి జ్యోతి బాస్, ఆళ్లసాంబిరెడ్డి, టి. శ్రీరాములు, వుద్దంటి దుర్గా రావు, మొసలి పకీరయ్య, పండల ప్రసాదు, పులివర్తి ప్రసాద్, వల్లభాపురపు సాంబశివరావు, అప్పికట్ల ప్రకాష్ రావు, సుబ్బా రావు, బి. సత్యమారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మేడికొండూరు

మండలంలోని సిరిపురం గ్రామంలో శనివారం మోడీ వ్యతిరేక విధానాలపై కరపత్రాలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు బోట్ల రామకృష్ణ, దుర్గం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ ప్రత్తిపాడులో పెట్రోల్ బంక్ వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణ రావు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదీన సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చలో ఢిల్లీ" కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె ఆదినారాయణ, సిఐటియు మేడికొండూరు మండల కార్యదర్శి సిహెచ్ రమేష్ , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మధు,నాగరాజు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు,గాలి నాగరాజు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు తామస్ వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఫిరంగిపురం

మండలంలోని పొనుగుపాడులో వాల్‌పోస్టర్‌ను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు జి.వెంకటేశ్వరరావు,కె.కోటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు షేక్ కాజా, మస్తాన్‌వలి, సిహెచ్ శ్రీనివాసరావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరులో ప్రచారం

తాడేపల్లిలో బైక్ ర్యాలీ

'ప్రతిపక్ష ఎమ్మెల్యేలు హుందాగా వ్యవహరించడం లేదు'

ప్రజాశక్తి-మంగళగిరి

శాసనసభలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు హుందాగా వ్యవహరించడం లేదని, అందువలన సస్పెండ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను తమ్మినేని సీతారాం దంపతులు సందర్శించారు. ఆలయ ఈవోఎ. రామ కోటిరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరులతో స్పీకర్ మాట్లాడారు. ఇటీవల శాసనసభలో జరిగిన ఘటనపై ప్రశ్నించగా ఆయన స్పందిస్తూ సభలో ప్రతిపక్ష సభ్యులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, ప్రవర్తిస్తున్న తీరుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై అడిగే విధానంలో తేడా ఉందని అన్నారు. గతంలో శాసనసభలో ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే వినాలనిపించేదని, నేడు ఆ పరిస్థితి లేదని చెప్పారు. సభకు ఎందుకు వసున్నారో, ఏ విధంగా మాట్లాడుతున్నారో ప్రజలు చూస్తున్నారని అన్నారు. పార్లమెంటరీ విధానంలో సభను వినియోగించుకోవడంలో తేడా ఉందని, ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సింది పోయి వ్యక్తిగత సమస్యలను తీసుకువస్తున్నారని మర్శించారు.

విలేకరులతో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

మోటర్ వాహనాల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-మంగళగిరి

పెదకాకాని సెంటర్ నుండి వెనిగండ్ల బోసు బొమ్మ సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. మోటార్ వాహనాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ మొత్తంలో పెంచిన పెట్రోల్,డీజిల్, ఎస్ గ్యాస్ ధరలు తగ్గించాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని, 15 సంవత్సరాలు దాటిన వాహనాలను తీసివేయాలనే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో,లారీ, కారు, జీవు టాటా మ్యాజిక్, అంబులెన్స్ తదితర వాహనాల డ్రైవర్లు క్లీనర్లు ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే భారీ ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఇప్పటికే టోల్ టాక్స్ లు, రోడ్ టాక్స్ పెనాల్టీలు ,గ్రీన్ టాక్స్ మోటార్ వాహనాల చట్ట సవరణ, కిస్తీలు కట్టలేక ఇబ్బంది పడుతున్న రవాణారంగ కార్మికులపై కేంద్ర ప్రభుత్వం విపరీతమైన భారాలు వేసిందని అన్నారు. పదిహేనేళ్ల దాటిన వాహనాలను తుక్కు కింద మార్చాలన్న ప్రతిపాదన వలన డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్‌లు తమ ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.ఏడుకొండలు,బి.యాకోబు, కె.వెంకటరెడ్డి, ఇస్మాయిల్, ఎస్‌కె ఇస్మాయిల్, స్వామి నాయక్ కొండలరావు, సాంబయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం

ప్రజాశక్తి-మంగళగిరి

కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితంగా నిరంతర పోరాటం చేయాలని సిఐటియు గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ చెంగయ్య అన్నారు. శని వారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ సమావేశం జరిగింది. సమా వేశానికి అసోసియేషన్ అధ్యక్షులు పి.శివశంకర్ అధ్యక్ష వహించారు. చెంగయ్య తన ప్రసంగాన్ని కొన సాగిస్తూ అనేక పోరాటాల ద్వారా భారతదేశంలో కార్మిక చట్టాలను సాధించడం జరిగింద న్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, వారికి నష్టం కలిగించే లేబర్‌కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకు రావడం తగదన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా వివిధ రంగాల్లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. సిఐటియు మాజీ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ కార్మికులు సంఘంగా ఉండి పోరాటం చేయడం వల్ల ఎయిమ్స్ లో విజయం సాధించడం జరిగిందని అన్నారు. సమావేశంలో ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసి యేషన్ నాయకులు జి కోటేశ్వరావు, పి.సాంబశివరావు, ఆర్ రంగారావు, కె.బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

3న జంతు వధ నిషేధం

ప్రజాశక్తి-తెనాలి

ఈ నెల 3న మహావీర్ జయంతిని పురస్కరించు కుని జంతు వధ నిషేధమని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత రావు శనివారం తెలిపారు. పట్టణంలో జంతు వధశాలలు , మాంసం దుకాణాలు మూసివేయాలని, హోటళ్ళలోనూ మాంసాహార విక్రయాలు నిషేధమని తెలిపారు. ఈ విషయమై వ్యాపారులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పది పరీక్షా కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-ముప్పాళ్ల: పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ భవానీశంకర్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి రూపావతిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ మాబువలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

శ్మశాన వాటిక అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-చిలకలూరిపేట: స్థానిక రాగన్నపలెం 27వ వార్డులోని శ్మశానావాటికలో జరిగే అభివృద్ధిలో పనులను శనివారం చైర్మన్ ఎస్‌కె రఫాని, కమిషనర్ సిహెచ్ గోవిందరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్‌కె రఫాని మాట్లాడుతూ శ్మశానాల అభివృద్ధి కోసం మంజూరు చేసిన రూ.5లక్షలతో ఈ స్మశాన వాటికలలో మొలచిన పిచ్చి,తుమ్మ చెట్లను తొలగించి శుభ్రపరస్త మన్నారు. వార్డు కౌన్సిలర్ అన్నపరెడ్డి శ్రీలక్ష్మి వార్డు పర్యటనకు వచ్చిన కమీషన్‌ర్ సిహెచ్.గోవిందరావు,చై ర్మన్ ఎస్.కె.రఫానిలను వార్డు పేద ప్రజల కోసం ఈ స్మశాన వాటికల దగ్గరలో రెండు మరుగుదొడ్లను నిర్మించాలని కోరారు. అనంతరం చైర్మన్, కమిషనర్ మసీదు వెనుక బజారులో నూతనంగా నిరించిన సిసిరోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పిలు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన

పజాశక్తి-నరసరావుపేట

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలుపెట్టి 700 రోజులైన సందర్భంగా ఆ ఉద్యమానికి మద్దతుగా సిపిఐ పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి పల్నాడు జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఉక్కు పరిశ్రమ కార్మికులు చేస్తున్న పోరాటానికి ఏఐటియుసి అండగా ఉంటుందన్నారు. మోడీ ప్రభుత్వం ఎల్ఐసి,రైల్వే, ఓడరేవులు, హైవేలు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల జీవితాలను చిన్నభిన్నం చేస్తుందని మండిపడ్డారు. కులమత పార్టీలకతీతంగా 5 కోట్ల ఆంధ్రులు ఏకతాటిపై ఉండి పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, అంజిరెడ్డి, వెంకయ్య, గౌస్, సురేష్, సుబ్బారావు, కొవ్వూరు సుబ్బారావు, గురువారెడ్డి, సుబ్బారెడ్డి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి-నరసరావుపేట

విద్యార్థులు పోటీ పరీక్షలకు గ్రంథాలను సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. . శనివారం నరసరావుపేట పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థలో విజిట్ టు లైబ్రరీ-(2) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాల కొనుగోలుకు, అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దాతలు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, ప్రక్కన జాయింట్ కలెక్టర్

డాక్టర్ కారసాని శ్రీనివాస్ రెడ్డి, ఈఎం స్వామి, పడవల మల్లికార్జునరావు, ఏ.సాయి కార్తీక్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ గుంటూరు సెక్రెటరీ కే ఝాన్సీ లక్ష్మి, శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్న రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-నరసరావుపేట

మాట్లాడుతున్న డిఈ.ఓ శామ్యూల్ కుమార్

పల్నాడు జిల్లా నరసరావుపేటలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ కుమార్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఈఓ మాట్లాడుతూ ఈనెల 3 నుండి 18 వరకు జరగనున్న పరీక్షలకు విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గించేందుకు ప్రతి పరీక్షకు మధ్య ఒక రోజు వ్యవధి ఉండేలా ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సైతం సెల్ ఫోన్ వాహనంలో పెట్టి పరీక్షా కేంద్రాల లోపలికి వెళ్లేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా 126 పరీక్షా కేంద్రాలలో 24354 మంది అభ్యర్థులతో పాటు ఒకసారి తప్పి మళ్ళీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు 1946 మంది ఉన్నారన్నారు.పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అపాయింట్మెంట్స్, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,ఫ్లయింగ్ స్క్వాడ్ , సిట్టింగ్ స్క్వాడ్, అదేవిధంగా సి సెంటర్ కస్టోడియన్స్, ఇన్విజిలేటర్స్ సెంటర్స్‌లో రిపోర్ట్ చేశారని పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షలలో నైతికత ముఖ్యమన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో, సహకారంతో పదో తరగతి పరీక్షలను నిర్వహిస్తామన్నారు. హాల్ టికెట్ చూపి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. నిర్ణిత సమయం దాటాక పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఇంటి వద్ద ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

85 శాతం పన్ను వసూళ్లు అభినందనీయం

ప్రజాశక్తి-నరసరావుపేట

నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో 85 శాతం పన్ను వసూళ్ళు అవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు.శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డీ మాఫీతో పన్ను చెల్లింపులకు ఆహ్వానం పలకడంతో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 16.25 కోట్లకుగాను, రూ 13.76 కోట్లు వసూలైనట్లు పేర్కొన్నారు. 2021-2022 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 7 కోట్ల పన్నులు మాత్రమే వసూలు అయ్యాయన్నారు. 85 శాతం పన్ను వసూళ్ళతో నరసరావుపేట పురపాలక సంఘం టాప్ 20లో నిలిచిందన్నారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం సిబ్బందిని అభినందించారు. నరసరావుపేట ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ పన్ను వసూళ్ళలో ఎమ్మెల్యే సహకారం ఎంతో ఉందన్నారు. శత శాతం పన్ను వసూళ్లకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘం అబివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ డి.శ్రీనివాసరావు పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్: రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా, ప్రభుత్వం అందించిన మద్దతు ధరకు విక్రయించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు అధ్యక్షత వహించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ పంటను పండించే క్రమంలోనే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకుంటే ప్రభుత్వం నుంచి మద్దతు ధర,పకృతి విపత్తుల సమయంలోనూ పరిహారం, ఇతర ప్రభుత్వ రాయితీలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు .కార్యక్రమంలో మున్సిపల్

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైసిపి రూరల్ మండలం కన్వీనర్ ఆర్.పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం, విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జైబూన్ బి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్ ఎ.శివప్రసాద్, యార్డు వైస్ చైర్మన్ శివరామిరెడ్డి, పల్నాడు జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ కృష్ణారావు , తహశీల్దార్ కె నగేష్, ఇంచార్జ ఏడిఏ శ్రీధర్ రెడ్డి, యార్డు కార్యదర్శి భాస్కర రెడ్డి, రైతులు పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్స్‌తో పిండి వంటలు ప్రదర్శన

ప్రజాశక్తి -వినుకొండ: మునిసిపాలిటీ పరిధిలో బి సెక్టార్‌లోని పాములు కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ పక్షోత్సవాల్లో మిల్లెట్స్‌తో రకరకాల పిండి వంటలు పరిదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ భార్య కౌన్సిలర్ షకీలా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాలు వాటి ఆవశ్యకతను గురించి వివరించారు. వాటి వలన మహిళలు ఆరోగ్యంగానూ, ఉల్లాసంగానూ ఉంటారని, గర్భిణీలలో రక్తహీనత నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్ అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంఎస్,ఆయాలు గర్భిణీలు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు

పంచాయతీ వార్డు మెంబర్ మృతి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామ టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ పంచాయితి వార్డు మెంబర్ సయ్యద్ బాజీ (40) శుక్రవారం అకాల మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు సయ్యద్ బాజీ భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంభ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. వైవి వెంట టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు , గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బాజీకి నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి అనుపకళ పరామర్శ

ప్రజాశక్తి - అచ్చంపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంపంగి శ్రీను కుటుంబ సభ్యులను పెదకూరపాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చల్ల అనుపకళ శనివారం పరామర్శించారు. అచ్చంపేట టిడిపి కార్యకర్త అయిన శ్రీను 4 రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నరసరావుపేటలోని అమూల్య నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్నాడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ శ్రీనుని ఫోన్లో పరామర్శించారు. అధైర్యం పడొద్దని శ్రీను భార్యకి ధైర్యం చెప్పారు. మండల టిడిపి సీనియర్ నాయకులు సంపంగి శ్రీను రాంబాబు పరామర్శించిన వారిలో ఉన్నారు.

బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడికి ఖండన

ప్రజాశక్తి-వినకొండ

బిజెపిజాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడి చేయడం అమానుషమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పల్నాడు జిల్లా బిజెపి ఉద్యమ కమిటీ మెంబర్ మేడం రమేష్ అన్నారు. దాడికి నిరసనగా శనివారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు నియోజకవర్గ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో శివయ్య స్తూపం సెంటర్లో నిరసన ప్రదర్శన , సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంఘటన లో పోలీసులకు, బిజెపి నాయకులకు తోపులాట జరిగింది. అనంతరం మేడం రమేస్ మాట్లాడుతూ పోలీసులు దగ్గరుండి కారు ఆపి దాడి చేయించారని ఈ ఘటనలో తాను అక్కడే ఉన్నానని పేర్కొన్నారు. ఈ దాడి వెనుక వైసిపి ఎంపీ నందిగామ సురేష్ హస్తం ఉందని వెంటనే ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్చార్జ్ యార్లగడ్డ లెనిన్ , జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఎండ్లూరివీరయ్య, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పెంచిన మందుల ధరలను తగ్గించండి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచిన మం దుల ధరలను తగ్గించాలని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. శనివారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద సిపిఎం శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శివశంకర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిదేళ్ల నుండి దేన్ని వదలకుండా ధరల విపరీతంగా పెంచుకునిపోతోందని విమర్శించారు. మరలా ఇప్పుడు సామాన్య ప్రజానీకం నిత్యం వినియోగించే ఔషధాల ధరలను విపరీతంగా పెంచడం దుర్మార్గమని అన్నారు. ఒక్కసారిగా ఔషధాల ధరలు 12.12 శాతం పెంచడం జాతీయ ఔషధాల ధరల నిర్ణయాక మండలి చరిత్రలో ఈ స్థాయిలో పెంచడం ఎన్నడూ లేదన్నారు. అదేవిధంగా జ్వరం మందులు యాంటీబయోటిక్స్,అంటువ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, డయాబెటిక్స్, చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్స్, రక్త ప్రసరణ సంబంధించిన జబ్బులు వంటి 384 రకాల వ్యాధులపై మందుల ధరలను పెంచడం అంటే సామాన్యుని ఆరోగ్యానికి దెబ్బతీయడమేనని దుయ్యబట్టారు. కార్పొరేట్ శక్తులకు ఇచ్చిన రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలు అందరూ వాడే మందులపై ధరలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. పెంచిన ఔషధాల ధరలను తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కె.శివన్నారాయణ, వై. సాయిబాబు, కె.రమేష్, డి సురేష్, బాణావత్ నాగేశ్వరరావునాయక్ పాల్గొన్నారు.

వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద సిపిఎం శ్రేణులు నిరసన

మామిళ్లపల్లి సచివాలయంలో ఎంపిపి తనిఖీ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం మామిళ్ళ పల్లి గ్రామంలో ని సచివాలయం ను శనివారం మండల ఎంపిపి భవనం పద్మలీల తనిఖీ చేశారు.గ్రామ పరిధి లో జరుగుతున్నా అభివద్ధి పనులతో పాటు వివిధ సంక్షేమ పథకాల అమలు తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు.రికార్డులు పరిశీలించారు.ఇటీవల జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనులు కొత్త పెన్షన్లు జగనన్న గహాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మారుతి శేషమాంబ, మామిళ్లపల్లి సర్పంచ్ జాలాది యానాది రావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

మే 13 న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్య కుమారి పేర్కొన్నారు. పొన్నూరు కోర్టుల ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడి తగిన క్రిమినల్ కేసులు ,సివిల్ కేసులు ,చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు , ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో ప్రత్యక్షముగా హాజరు కావచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నంబర్ 949 2662537లో లేదా మెయిల్ ఐడి: pnrmisc @yahoo.comలో సంప్రదించాల్సిందిగా కోరారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం: ఎమ్మెల్యే అన్నాబత్తుని

ప్రజాశక్తి-తెనాలి

వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం శనివారం పట్టణం లోని 39 వ వార్డులోని పొట్టి శ్రీరాములు పార్కు లో జరిగింది. స్థానిక 1, 2, 3, 4, 39, 40 వార్డుల లబ్ ్ధదారులకు సంబందించి నిర్వహించిన పంపిణీలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మొత్తం వార్డులకు సంబందించి మొత్తం 2338 మంది లబ్ధిదారులకు రూ.1.73కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు చెప్పారు. పురపాలక సంఘ పరిధిలో మొత్తం 14656 గ్రూపు లకు సంబంధించి మూడవ విడత ఆసరా పంపిణీ కింద రూ.11.97 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ, మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల న్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం. జస్వంతరావు, ఆయా వార్డు ల కౌన్సిలర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు, మెప్మా సిఎంఎవో మాధవరావు, అరుణ పాల్గొన్నారు.

ఆసరా లబ్దిదారులతో ఎమ్మెల్యే శివకుమార్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వైఎస్సార్ ఆసరా మూడవ విడత నిధులను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఐతానగర్ 39వ వార్డు శ్రీ పొట్టి శ్రీరాములు పార్క్ ఆవరణలో పంపిణీ చేశారు. పట్టణ పరిధి 01, 02, 03, 04, 39, 40 వార్డుల్లో 2338 డ్వాక్రా గ్రూపు లబ్దిదారులకు రూ 1.73 కోట్ల చెక్కును అందజేసారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెనాలి పురపాలక సంఘం పరిధిలో మొత్తం 14656 గ్రూపులకు సంబంధించి మూడవ విడత ఆసరా పంపిణీ ద్వారా రూ 11.97 కోట్లు లబ్ది చేకూరిందని ఎమ్మెల్యే అన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-దుగ్గిరాల

అధికారంలో లేకపోయినా కుల,మత ప్రసక్తి లేకుండా అన్ని వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అనేక సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని శివాలయం సెంటర్‌లో శనివారం నారా లోకేష్ ఆధ్వర్యంలో తాగునీరు, మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ చలివేంద్రం వేసవికాలం పూర్తయ్యే వరకు కొనసాగుతుందన్నారు.పార్టీ కార్యా లయం వద్ద ఆరుగురికి తోపుడుబండ్లు, ఒకరికి ఇస్త్రీ బండి అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు

కేశంనేని శ్రీ అనిత మాట్లాడుతూ పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు లోకేష్ చేపట్టిన సేవా కార్యక్రమాలు చూసి మరికొందరు వాటిని అమలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వి.శ్రీకృష్ణప్రసాద్, టి.సీతారామయ్య , జి.శ్రీనివాస్, కాక బాబు, టి.అశోక్, కె.దేవదాస్, సయ్యద్ కరీముల్లా, జె. నరేంద్ర, వి.నరసింహారావు, యు. బాబురావు, పి.రవి, ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో ముగిసిన ఫిల్మ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలోని లలిత కళల విభాగం నిర్వహించిన రెండు రోజుల సినీఫిలియా వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి. షేడ్ స్టూడియోస్ సీఈఓ దేవీ ప్రసాద్ బలివాడ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయవాడ పరిసర ప్రాంతాల్లోని దర్శకులు, వర్ధమాన చిత్ర నిర్మాతలు ప్రదర్శనను సందర్శించారు. లలితకళల విభాగ అధిపతి సుభాష్ యలవర్తి అధ్వర్యంలో నిర్వహించిన ఫిల్మ్ ఫెస్టివల్ సందర్బంగా లలిత కళల విబాగ విద్యార్ధుల రూపొందించిన షార్ట్ ఫిలీంల ప్రధర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆర్ట్ గ్యాలరీ ఎక్స్ పో, షార్ట్ ఫిల్మ్ ఫోటీలలో భాగంగా ఎంపిక చేసిన షార్ట్ ఫిల్మ్ ల ప్రదర్శనతో కెఎల్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సినీ సందడితో పండుగ వాతావరణం నెలకొంది. విజువల్ కమ్యూనికేషన్ విద్యార్థులు తీసిన ఫోటోలతో కూడిన ఫోటో బుక్‌ను ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం కిషోర్ బాబు ఆవిష్కరించారు. ఫిల్మ్ ఫెస్టివల్‌లో భాగంగా లలిత కళల విబాగం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీల్లో విజేతలకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, లలిత కళల విబాగ అధిపతి సుభాష్ యలవర్తి తదితరులు పాల్గొన్నారు.

కీబోర్డ్ కళాకారుడు మురళీకృష్ణ కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శనివారం, ఆదివారం ఎన్టీఆర్ వ్యక్తిత్వంపై నటించిన సినిమాలపై, ఆయన రాజకీయ జీవితంపై జరిగే చర్చా కార్యక్రమంలో శనివారం కొత్తపేట పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. అనంతరం ప్రముఖ కళాకారుడు, కీబోర్డు ప్లేయర్ బన్నా రావూరి మురళీకష్ణ ను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో వక్తలు వేములపల్లి మల్లిఖార్జునరావు, కెవి సుబ్రహ్మణ్యం సినీదర్శకుడిగా ఎన్టీఆర్ అనేఅంశంపై ప్రసంగించారు.కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, వేమూరి రాధాకష్ణమూర్తి, వీరసుబ్రహ్మణ్యం, పుట్టా శివయ్య, మేడిద శ్యామ్ కుమార్, కాలేషా, నాయీబ్రాహ్మణ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

తాడేపల్లి 6వ వార్డులో 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ఆరో వార్డులో టిడిపి ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి రాష్ట్రంలో పరిపాలన లేకుండా చేశారని విమర్శించారు. ధరలన్నీ పెరిగి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కిరణ్, కెటివి ప్రసాద్, ఎ.మురళీ, ఎ.కుసుమ, సాంబిరెడ్డి, ఎం.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మణిపాల్‌లో సాయంత్రం ఒపి క్లినిక్ ఏర్పాటు

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రజల ఆరోగ్య సంరక్షనలో ముందు భాగన నిలబడే మణిపాల్ ఆసుపత్రి ప్రజలకు మరో శుభవార్త అందించింది. ప్రతి సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు అవుట్ పేషెంట్ డిపార్టుమెంట్ సేవలను ప్రారంభించినట్లు మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు అత్యవసర సమయాల్లో కూడా నాణ్యమైన ఆరోగ్య, వైద్య సంరక్షణకు ఇది దోహదపడుతుందన్నారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పల్మనాలజీ, ఇఎన్‌టి, పీడియాట్రిక్స్ ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, అంకాలజీ వంటి వివిధ ప్రత్యేకలతో అవుట్ పేషెంట్ విభాగం సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అపాయింట్‌మెంట్ కోసం 08645 669966, 18001025555 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

9న ఉభయ తెలుగు రాష్ట్రాల టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాకలో ఈ నెల 9వ తేదీ ఎపి, తెలంగాణ రాష్ట్రాల స్థాయిలో రాష్ట్రస్థాయి టెన్నీస్ బాల్ క్రికెల్ టోర్నమెంట్ (నాకౌట్) నిర్వహిస్తున్నట్లు కళ్లం ఫౌండేషన్ నిర్వాహకులు కె.శివగోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖరరెడ్డి, మహేష్‌రెడ్డి, చేతన్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.3,330 చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నెల 7వ తేదీలోపు తమ టీమ్ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. 9వ తేదీ ఓపెన్ డ్రా ద్వారా మ్యాచ్‌లు ఉంటాయని చెప్పారు. మొదటి బహుమతి రూ.లక్ష, రెండో, మూడు, నాలుగు బహుమతులు రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు అందజేయబడతాయని చెప్పారు. గ్రామీణ, పట్టణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు టెన్నీస్, క్రికెట్ లాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, తదితరులు

భారతదేశాన్ని శాస్త్రీయంగా అభివృద్ధిపరిచే క్రమంలో భావి శాస్త్రవేత్తలను పాఠశాలలే తయారు చేయాలని ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పేర్కొన్నారు. స్థానిక మల్లారెడ్డి నగర్ ది సెంట్రల్ స్కూల్ 23వ వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు శాస్త్ర సాంకేతిక అంశాల పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగేలా ప్రదర్శన ఏర్పాటు చేయటంలో పాఠశాలలు తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ ఎస్పి రామచంద్రరావు మాట్లాడుతూ పిల్లల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరము వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంపిటీషన్ సక్సెస్ కాలేజ్ డైరెక్టర్ ఎస్.రామన్, మాజీ కార్పొరేటర్ మాదా వెంకట ముత్యాలరావు, ఎకడమిక్ డైరెక్టర్ ఎస్ జ్ఞానశ్రీ, ప్రిన్సిపాల్ ఎ.దుర్గాదేవి పాల్గొన్నారు.

నేడు కమ్మ హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు అరండల్‌పేటలోని కమ్మ బాలుర హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు ఆదివారం ప్రారంభిస్తున్నట్టు నిర్వహాకులు తెలిపారు. సంస్థ కార్యనిర్వహాక కార్యదర్శి కొండబోలు కృష్ణప్రసాద్ శనివారం వసతి గృహంలో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ 1923లో అరండల్‌పేట 4వ లైనులో బాలుర కోసం ఈ హాస్టల్‌ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి చదువుకునే విద్యార్థులకు భోజనం, వసతి ఏర్పాటుకు అప్పట్లో శాఖమూరి లక్ష్మీదేవమ్మ, చిరుమామిళ్ల లక్ష్మీనారాయణ ప్రసాద్, జంపాల సాంబయ్య, జాగర్లమూడి కుప్పస్వామి చౌదరి, పాటిబండ్ల సీతారామయ్య, కొండబోలు బసవపున్నయ్య వంటి దాతల సహాకారంతో హాస్టల్‌ను స్థాపించారని తెలిపారు. దాతల సహాయంతో వందేళ్లుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. హాస్టల్‌లో చదువుకున్న విద్యార్థుల్లో ఎంతో మంది వివిధ రంగాలకు చెందిన వారు ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరి దాతలు సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం ప్రారంభిస్తున్న శతాబ్ది ఉత్సవాలను వచ్చే ఏడాది మార్చి 31 వరకు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్ణయించామని తెలిపారు. ఆదివారం జరిగే శతాబ్ది ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రి వై.సుజనా చౌదరి పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో కార్యదర్శి బంగారుబాబు, సంయుక్త కార్యదర్శి కె.రామారావు, కోశాధికారి బి.శ్రీనివాసరావు, జెకెసి కళాశాల అధ్యాపకురాలు పి.నాగసుశీల పాల్గొన్నారు.

ప్లేస్‌మెంట్‌లో కొలువులు పొందిన

విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞాన్ వర్సిటీ సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల తల్లిదండ్రుల్ని సన్మానిస్తున్న ఇమ్మాన్యుయల్ గోసుల తదితరులు

తల్లిదండ్రులు అవసాన దశలోకి చేరిన తర్వాత ప్రతి ఒక్కవిద్యార్థి వారితో కలిసి మెలిసి తోడుగా ఉండాలని హైదరాబాద్‌లోని ఈపీఏఎమ్ సిస్టమ్స్ సీనియర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఇమ్మాన్యుయల్ గోసుల అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో చదువుతూ ఈ ఏడాది ప్రాంగణ ఎంపికల ద్వారా ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇమ్మాన్యుయల్ గోసుల మాట్లాడుతూ డబ్బు వెంట ఎవరూ పరుగెత్తవద్దని, కష్టపడి పనిచేసుకుంటూ వెళ్తే డబ్బే మన వెంట వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవడంతో పాటు స్కిల్స్ అప్‌డేట్ చేసుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హిటాచి వంటారా, టాలెంట్ అక్విసేషన్ మేనేజర్ ప్రశాంత్ నిడమర్తి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో మాంద్యం వచ్చిందని ఎవరూ ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు. మాంద్యంలో కూడా అవకాశాలను అందిపుచ్చుకున్న వారే అసలైన విజేతలన్నారు. విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క విజ్ఞాన్ యూనివర్సిటీ మాత్రమే ఇలా తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమాన్ని అనవాయితీగా నిర్వహిస్తోందని తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన 1429 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని అన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఉపాధ్యక్షులు లావు శ్రీకష్ణదేవరాయలు, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.

ఉద్యోగుల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు: ఉద్యోగులు తమ సర్వీసుకు సంబంధించి అందించిన ఫిర్యాదులను నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఎలాంటి తాత్సారం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.రాజ కుమారి, డిఆర్ఒ కె.చంద్రశేఖరరావుతో కలిసి ఉద్యోగుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 05 మంది ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు 02 మంది మొత్తం 07 మంది ఉద్యోగుల నుండి ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించి ప్రతి కార్యాలయంలో రిజిష్టర్‌లో నమోదు చేసి పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కలక్టరేట్ కు నివేదించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకూ గతంలో వచ్చిన 75 ఫిర్యాదులలో 41 పరిష్కరించినట్లు, 34 పరిష్కరించాల్సి వుందని తెలియజేశారు. నేడు స్పందనలో అందిన 07 ఫిర్యాదులు, పెండింగ్‌లో ఉన్న 34 ఫిర్యాదులు మొత్తం 41 ఫిర్యాదులపై చర్యలు తీసుకొని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, డ్వామా పీడీ హరిహరనాథ్, యుగంధర్‌కుమార్, డిఈఓ శైలజ, డిఎస్ఓ పద్మశ్రీ, డిఎఒ ఎన్. వెంకటేశ్వర్లు, డియం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిణి మనోరంజని, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నగదు రహిత వైద్యసేవలపై పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

పుస్తకం ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న ఉచిత, నగదు రహిత వైద్యసేవల వివరాలతో రూపొందించిన పుస్తకాన్ని కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల్లో ఏఎన్ఎం, ఆరోగ్య మిత్రలందరికీ అందించి అవగాహన కల్పించాలని జిల్లా కోఆర్డినేటర్ జయరామకష్ణను ఆదేశించారు. ఈ పుస్తకంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్న నగదు రహిత వైద్యసేవలు పొందుపరిచినట్లు చెప్పారు. అలాగే సచివాలయ ఆరోగ్య మిత్ర ప్రధాన విధులను సూచించారు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం, ఆరోగ్య మిత్రలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం, ఆరోగ్య మిత్రలకు తప్పని సరిగా అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె.చంద్ర శేఖరరావు, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ జయరామకష్ణ, డియంఅండ్ హెచ్ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.ప్రభావతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ హనుమంతరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించటానికి ఏర్పాటు అవగాహన సదస్సులో ఐఏఎస్ అధికారి అద్దంకి శ్రీధర్‌బాబు విచ్చేసి విద్యార్థులకు సూచనలు చేశారు. ప్రతి క్రికెటర్ తన చివరి ఓవర్‌లో ఎలాగైతే తన శక్తినంతా కూడగట్టుకొని పోరాడుతాడో అలాగే మీరు కూడా ఈ 15 రోజుల్లో ఈ సంవత్సరం మొత్తం చదివినవి రాయాలని అన్నారు. జీవితంలో పదో తరగతి సర్టిఫికెట్ చాలా ముఖ్యమైనదని, దానిలో మార్కులు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, హెచ్‌ఎం రాంబాబు, ఇన్‌ఛార్జి యం.విలియమ్స్ పాల్గొన్నారు.

రేపటి నుండి ఒంటిపూట బడులు

ప్రజాశక్తి-గుంటూరు : పాఠశాల విద్య కమిషనర్ ఉత్తర్వులను అనుసరించి ఏప్రిల్ 3వ తేదీ నుండి విద్యా సంవత్సరంలో చివరి పనిదినం 30వ తేదీ వరకూ ఒంటిపూట బడులు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని జెడ్పీ, మున్సిపల్, ఎయిడెడ్, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 9 తరగతుల విద్యార్థులకు ఉదయం 7.45 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ పాఠశాల నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కావున ఉప విద్యాశాఖ అధికారులు, ఎంఇఒలు, హెచ్‌ఎంలు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఒంటిపూట బడులను ప్రతి ఒక్క పాఠశాల సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలని స్పష్టం చేశారు. ఏప్రిల్‌లో రెండో శనివారం పనిదినంగా పరిగణించాలని, అన్ని పాఠశాలల్లో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లో తరగతులు నిర్వహించకూడదని స్పష్టం చేశారు. ప్రతి పాఠశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ అంశాలను సంబంధిత డివిజనల్, మండల విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

అమరావతి రైతుల అలుపెరగని పోరాటం

రాజధాని అమరావతి రైతుల పోరాటంకు 1201రోజులు అయింది. 1200 రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రాజధాని మందడంలో జరిగిన బహిరంగ సభలో వైసిపి మినహా మిగిలిన పార్టీలన్నీ పాల్గొన్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మొదటి నుంచి రాజధాని అమరావతి అభివృద్ధి విషయంలో ద్వంద్వ వైఖరి అవలంభిస్తుంది. నిధుల కేటాయింపు, మూడు రాజధానుల ప్రకటన తరువాత కూడా బిజెపి వైఖరి సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. తెలంగాణలో రాజకీయంగా లబ్ధిపొందేందుకు అమరావతి రైతుల ఉద్యమానికి బిజెపి మద్దతు పలుకుతుందని విమర్శలు లేకపోలేదు. బిజెపి కేంద్ర నాయకత్వం వైసిపి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతుండగా రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శల దాడి చేస్తున్నారు. ఢిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తామని 2015 అక్టోబరు 22న అమరావతి శంకుస్థాపన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇంత వరకు అమలు కాలేదు. అమరావతి రాజధాని విషయంలో తమ ప్రమేయం లేదని ఇది రాష్ట్ర ప్రభుత్వ అంశమని న్యాయస్థానంలో మూడు దఫాలుగా కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఒక్క మాట చెబితే సిఎం జగన్ అమరావతిని కొనసాగించరా అని సిపిఐ నేత రామకృష్ణ చేసిన వ్యాఖ్యలకు బిజెపి నుంచి సరైన సమాధానం రాలేదు. మరో వైపు ముఖ్యమంత్రిపై తీవ్ర విమర్శలు చేసినందుకు నిరసనగా వైసిపి కార్యకర్తలు శుక్రవారం మందడం సభ అనంతరం బిజెపి నాయకులకు తమ నిరసన తెలిపారు. బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. దాడికి పాల్పడ్డారు. 1201 రోజులుగా అమరావతి రైతులు ఉద్యమం చేస్తున్నా వైసిపి ప్రభుత్వం లక్ష్య పెట్టడం లేదు. మూడు రాజధానులు, వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వ సలహా దారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మరో సారి స్పష్టం చేశారు. గత నెల 28న సుప్రీంకోర్టులో హైకోర్టు తీర్పుపై స్టే, రాజధాని కొనసాగింపుపై అటు ప్రభుత్వం, ఇటు రైతులు దాఖలు చేసిన పిటీషన్లపై విచారణ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే సుప్రీంకోర్టు ఈ కేసును జులై 11కి వాయిదా వేసింది. రాజధానికి భూములు ఇస్తే మీకు ఎంతో మేలు జరుగుతుందని గత ప్రభుత్వం రైతులకు ఆశపెట్టింది. 2015లో భూములు తీసుకున్న అప్పటి ప్రభుత్వం 2018 నాటికి అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాల్సి ఉంది. గత ప్రభుత్వం ఇవ్వలేదు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటన్నదీ రైతులు మధన పడుతున్నారు. రాజధాని భూ సమీకరణలో భూములు ఇచ్చిన దాదాపు 24 వేల మంది రైతులతో పాటు 29 గ్రామాల పరిధిలో రైతుల వద్ద భూములు కొని పెట్టుబడి పెట్టి వేలాది మంది తీవ్రంగా నష్టపోయారు. 2019 డిసెంబరు 17న శాసనసభలో సిఎం జగన్ మూడు రాజధానుల ప్రకటనతో 29 గ్రామాల్లో రైతులు ఒక్క సారిగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. 2019 డిసెంబరు 18 నుంచి ఉద్యమానికి అమరావతి ఐక్య కార్యచరణ సమితీ పిలుపునిచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు విరామం లేకుండా 1201 రోజులుగా రైతులు తమ ఆందోళనను వివిధ రూపాల్లో కొనసాగిస్తున్నారు.

(ఎ.వి.డి.శర్మ)